



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం, 15 అక్టోబర్ 2025 ; పేజీలు 11


### ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన

# అంబేద్కర్ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి

**లండన్ (బ్రిటన్)లో అంబేద్కర్ నివసించిన ఇంటిని సందర్శించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):** భారతరత్న, భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లండన్ నగరంలోని కింగ్స్ హెన్రీ రోడ్డులో 1921-22 సంవత్సరాలలో నివసించిన గృహాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సందర్శించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జ్ఞాపకార్థం ఆయన నివాసం ఉన్న ఇంటిని మ్యూజియంగా మార్చారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన స్పీకర్ ప్రసాద్ కుమార్, అనంతరం వారు ఉపయోగించిన లైబ్రరీని, పడకగదిని, ఫోటో గ్యాలరీని మరియు వారు వాడిన వస్తువులను సందర్శించారు. ఈ సందర్భంగా విజిటర్స్ పుస్తకంలో సభాపతి ప్రసాద్ కుమార్ వ్రాస్తూ....

**భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీంరావు అంబేద్కర్ గారు లండన్ నగరంలో నివసించిన ఇంటిని సందర్శించడాన్ని నేను గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.** వెనుకబడిన కులంలో జన్మించి లండన్ మిగతా 3లో

---

#### జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా

## పకడ్బందీగా చర్యలు చేపట్టాలి...

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):** వికారాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఇసుక రవాణాపై సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇర్రిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ఎడి మైన్స్ సత్యనారాయణ, గ్రౌండ్ వాటర్ ఎడి రవి, ఎఓ పర్వీన బేగం, డి సెక్షన్ సుపరింతెన్డేంట్ మున్నిర్, ఇడిఎం మహమూద్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



---

## తెలంగాణ రైజింగ్ విజన్

- 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి
- రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశగా సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష

**మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశంలో అగ్రగామిగా నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ విజన్-2047" డాక్యుమెంట్‌ను మిగతా 3లో

---

## ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) : ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడితే మిగతా 2లో

---

# 104 సేవలు బంద్

- గ్రామాల్లో నిలిచిపోయిన వైద్య సేవలు
- ఉద్యోగ సిబ్బంది వైద్యశాఖలో సర్దుబాటు
- పాడైపోయిన అంబులెన్స్ వాహనాలు వేలం
- 10 వాహనాల వేలం ద్వారా రూ.. 12.50 లక్షలు



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) :** జిల్లాలో గత కొన్నేళ్లుగా సేవలు అందించిన 104 విభాగం సేవలకు ఇక పూర్తిగా ఫుల్‌స్టాప్ పడింది. ఈవ్యవస్థ కనుమరుగైంది. సంచార వాహనాల్లో ప్రతి ఊరికి వెళ్లి.. బీపీ, షుగర్ తదితర జీవనశైలి వ్యాధి బాధితులకు ప్రతి నెలా పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు ఉచితంగా అందించిన 104 ఇక చరిత్రగా మిగిలిపోనుంది. పల్లె దవఖానాల అమలుతో 104 వాహనాలు వినియోగం లేకపోవడంతో వాహనాలు పాడైపోయాయి. దీంతో జిల్లాలోని 10 అంబులెన్స్ 104 వాహనాలు వేలం వేశారు. 104 అంబులెన్స్‌లో పనిచేసే వైద్య సిబ్బందిని వైద్యారోగ్య శాఖలోనే సర్దుబాటు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం 104 సేవలకు స్వస్తి పలికింది. వైద్య ఆరోగ్యశాఖలో 104 వాహనాల సేవలు రద్దు చేసింది. మార్మూల ప్రాంతాల్లో బీపీ, షుగర్, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారికి స్థానికంగా ట్రీట్‌మెంట్ అందించేందుకు 2008లో వైఎస్సార్ సర్కార్ 104 అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించింది. ఇందులో ఎఎన్ఎం, ఫార్మసిస్ట్, ల్యాబ్‌టెక్నీషియన్, మెడికల్ అసిస్టెంట్, డ్రైవర్‌ను నియమించింది. వీరు ప్రతి ఊరుకి 30 రోజులకో సారి వెళ్లి బాధితులకు టెస్టులు చేసి టాబ్లెట్లు, మందులు అందించేవారు. మిగతా 2లో

# 104 సేవలు బంద్




**మొదటిపేజీ తరువాయి...**
అయితే నాన్ కమ్యూనికల్ డిసీజెస్ ప్రోగ్రాం ద్వారా మెడికల్ అండ్ హెల్త్ స్టాఫ్ గ్రామాల్లో ఇంటింటి తిరిగి బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక రోగాలకు మందులు ఇస్తున్నారు. అటు పల్లెల్లో మెరుగైన సేవలు అందించేందుకు పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలో 104 అంబులెన్స్ అవసరం లేదని భావించిన సర్కారు సేవలను నిలిపివేసింది.

**వాహనాల వేలం..**
ఇప్పటికే 104 సేవలను నిలిపివేసిన సర్కార్ 104 సర్వీసులో పనిచేస్తున్న అంబులెన్స్‌లను వేలం వేసింది. 10 వాహనాలను వేలం వేయగా రూ. 12.50 లక్షలు వచ్చాయి. ఈ డబ్బులను జిల్లా వైద్యారోగ్యశాఖలో జమ చేశారు.

**26 మంది వైద్య సిబ్బంది సర్దుబాటు..**
104 సేవల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందిని వైద్యారోగ్యశాఖలో సర్దుబాటు చేశారు. 26 మందిని జిల్లాలోని మెడికల్ కళాశాల, కుత్బుల్లాపూర్‌లోని పీహెచ్‌సీలకు డిప్యూటీషన్ వేశారు. ఇందులో సెక్యూరిటీ గార్డ్స్, డీఈవోలు, డ్రైవర్లు ఉన్నారు. ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లు, వివిధ పీహెచ్‌సీల్లో విధులు నిర్వహిస్తున్నారు.

**15 ఏళ్ల పాటు సేవలు..**
15 ఏళ్ల పాటు 104 సేవలు.. గ్రామాల్లో ప్రజలకు ప్రాణనాడిగా నిలిచాయి. రోగులున్న చోటుకు వెళ్లి వారికి వైద్య సేవలు అందించాలి. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలతో పాటు వారికి అవసరమైన మందులను ఉచితంగా ఇచ్చాయి. రక్తపోటు, మధుమేహం, మూర్ఛ, ఆస్తమా వంటి వ్యాధులతో పాటు గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాయి. నెల రోజులకు సరిపడా మందులను కూడా ఉచితంగానే 104 సిబ్బంది అందంచారు. ఒక్కో వాహనం పరిధిలో 50 గ్రామాలు ఉండగా.. ఈ వాహనం ఆ 50 గ్రామాల్లో నెలకొసారి పర్యటించింది. ఆసుపత్రులకు రాలేని వారికి, మారుమూల ప్రాంతాల వారికి ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

**ఇబ్బందుల్లో వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు..**
104 సేవలు నిలిపివేయడంతో గ్రామీణ ప్రాంతాల్లోని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రాల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మండలంలో ఎక్కడో ఓ చోట పీహెచ్‌సీ ఉండటంతో.. మారుమూల ప్రాంత రోగులు బీపీ, షుగర్, ఇతర మందుల కోసం ఇబ్బందులు పడుతున్నారు. 104 అంబులెన్స్ గ్రామాలకు వచ్చి మందులు ఇచ్చివెళ్లేవారని, ప్రస్తుతం మందుల కోసం మండల కేంద్రానికి రావాల్సి వస్తుందని వాపోతున్నారు. వైఎస్సార్ ప్రభుత్వం సదుద్దేశంతో ఏర్పాటు చేసిన 104 సేవలు రద్దు చేయడం మంచిది కాదంటున్నారు. రద్దు చేసిన 104 సేవల స్థానంలో ప్రభుత్వం మరో పేరుతో ఇలాంటి కార్యక్రమాన్ని ప్రారంభించాలని పేర్కొంటున్నారు. గ్రామాలకు 104 సేవలు నిలిపివేయడంతో మందుకు ఖర్చు, పరీక్షల ఖర్చు, రవాణ ఖర్చులు పెరిగిపోయినట్లు వాపోతున్నారు. 104 సేవలను పునఃప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సన్న వడ్ల బోనస్.... బోగసేనా....?

▶▶ 5 నెలలు గడుస్తున్నా..... రైతులకు అందని తీరు.....!

▶▶ మండలములో రైతులు పండించిన వడ్లు.. 6500 ఎకరాల లో 160 మెట్రిక్ టన్నుల దిగుబడి

▶▶ ఎది ర మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:14): సన్న వడ్ల కు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినా క్వింటా వడ్లకు 500 రూపాయలు రైతుల కాతల్లో జమ చేస్తామని పదేపదే ప్రకటించారు. కాని ఇప్పటి వరకు ఏ రైతు కాతల్లోపడలేదని ఎది ర మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సన్న వడ్ల పండించిన రైతులకు గిట్టుబాటు ధర తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి క్వింటకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని ఉత్తరు నీ ప్రగాల్బాలు పలికారని ప్రమోద్ రావు ఎద్దేవ చేశారు. రైతులను నట్టేట ముంచారు అని ఆయన అన్నారు. మా రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద కు తీసుకెళ్ళి తే అక్కడ నానా కొర్రీలు పెట్టీ బస్తకు రెండు కిలోల నుండి ముడుకిలోల వరకు కటింగు చేసిన రైతులు బరించారు. మా మండలంలోని అన్ని గ్రామాల లో సన్న వడ్ల 6500 ఎకరాలలో వరి సాగు చేశారని ప్రమోద్ రావు అన్నారు. ఈ సాగు విస్తీర్ణంలో దాదాపు 162. మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని ఆయన తెలిపారు. మా మండలంలో అధిక వర్షాలు పడి తే రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారని ఆయన తెలిపారు. రైతులు తమ కు మద్దతు ధరతో పాటు బోనస్ గా 500 రూపాయలు వస్తాయని ఎంతో ఆశతో కొనుగోలు కేంద్రాల వద్ద తుకాలు వేశారని ప్రమోద్ రావు అన్నారు. కాని ఇప్పటి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న వడ్ల బోనస్ ఉసే ఎత్తటం లేదని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఎది ఏమైనా ఇప్పటి కైన సంబంధిత అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కాతా ల్లో 5%శీశీ% బోనస్ రూపాయలు జమా చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏరపడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో 34 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని, జిల్లాలో 6 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. అధికారులు, ధాన్యం సేకరణ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అన్ని శాఖలతో పరస్పర సమన్వయం పెంపొందించుకుని వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగాలే కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి తపపనిసరిగా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేస్తూ, ఆ కేంద్రంలోనే ధాన్యం కోనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ తాగునీరు, తగిన నీడ వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యతా ప్రమాణాకు లోబడిధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్ధతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపర్చాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. పచ్చి ధాన్యం కోయకుండా రైతులను, హార్వేస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులను, దిగుమతులు వెంటనే జరిగాలే అవసరమైన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపచ్చిన ధాన్యం మిల్లులకు పంపాలని సూచించారు. తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు సరిపడా అందుబాటులో ఉండాలని తెలిపారు. క్రాప్ బుకింగ్, ధాన్యం సేకరణ వివరాలను వెంటనే నమోదు చేస్తూ,రిజిస్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ట్రక్ షీట్లలో అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూర్చుకోవాలని, ఇష్టానుసారంగా గన్నీ బ్యాగులను పంపిణీ చేయొద్దని తెలిపారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ధాన్యం తరలించిన రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించనున్నట్లు, ఏ చిన్న ఇబ్బందికి తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్ర ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్‌వో వనజాత, సివిల్ సప్లైయ్ డీఎం హరీష్, డీసీవో సుధాకర్, జిల్లా వ్యవసాయాధికారి ఉష, వ్యవసాయ శాఖ అధికారులు, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా సల్ల వినోద్ కుమార్ నియామకం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 14) : బిసి అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది సల్ల వినోద్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ దుగుంట్ల శ్రీధర్ వినోద్ కుమార్ కు నియామకాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మట్లాడుతూ తన పై విశ్వాసం ఉంచి ఉన్నత బద్యతను అప్పగించిన రాష్ట్ర కన్వీనర్ శ్రీధర్ కు బిసి సంక్షేమ సంఘం జాతియా అద్యక్షులు ఆర్ కృష్ణయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిసి న్యాయవాదులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తనవంతు సాయ సహకారాలు అందజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డీకొండ రవీందర్, మాదవరెడ్డి, సందీప్ గౌడ్, భరత్‌గౌడ్, మల్లేష్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాల చెరువులో మహిళ మృతదేహం

**"మూడు రోజుల క్రితం మిస్సింగ్‌గా ఫిర్యాదు..మమతా నగర్‌కు చెందిన కమలా మృతి"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):
రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంత్రాల చెరువులో ఒక మహిళ మృతదేహం లభ్యమవడంతో స్థానికుల్లో తీవ్ర కలకలం రేగింది. మీర్ పేట్ సీఐ శంకర్ నాయక్ పోలీసులు తెలిపిన వివరాలు వెల్లడించిన ప్రకారం..మృతురాలు మీసాల కమలా ( 52), అలియాస్ యాదమ్మ ఆమె భర్త మీసాల కృష్ణారావు బాలాపూర్ బడంగ్‌పేట్ మమతా నగర్ కాలనీ నివాసి. ఆమెకు ముగ్గురు కొడుకులు ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారని పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం కమలా కనిపించకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం చెరువు వద్ద మార్నింగ్ వాకర్స్ నీటిలో మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని హైడ్రా రెస్క్యూ బృందం సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆ మృతి దేవాని కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. మహిళ మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు దర్యాప్తులో ఉందని మీర్ పేట్ ఎస్ హెచ్ ఓ అధికారి తెలిపారు.

# డిజిపిని కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) రాష్ట నూతన డీజీపీగా నియమితులైన ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డి ని మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. డిజిపి కార్యాలయంలో ఆయనను కలిసిన గోలి శ్రీనివాస్ రెడ్డి ఆయనకు పుష్పగు

# తెలంగాణ రైజింగ్ విజన్

మొదటిపేజీ తరువాయి...

సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటున్న ఈ ప్రణాళిక తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి మార్గసూచిగా నిలవనుంది. ఈ నేపథ్యంలో ప్రతి పౌరుడు, ముఖ్యంగా ప్రతి ఉద్యోగి ఈ విజన్ రూపకల్పనలో భాగస్వామి కావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న విజన్-2047 పత్రం భవిష్యత్ తెలంగాణ యొక్క దిశ, దృష్టికోణాన్ని నిర్ణయించనుందని తెలిపారు. ఈ పథకం రూపొందడంలో ప్రతి ఒక్కరి ఆలోచన, సూచన, అభిప్రాయం అమూల్యమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వ యంత్రాంగం తీసుకుంటున్న ప్రయత్నాలకు ఉద్యోగులు తమ సలహాలు ఇవ్వడం ద్వారా కీలక పాత్ర పోషించవచ్చని ఆయన అన్నారు.

అక్టోబర్ 10న ప్రారంభమైన ఈ సర్వే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, ఎన్ఆర్ఐలు చురుకుగా పాల్గొంటున్నారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరించి, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, పర్యావరణ పరిరక్షణ, సాంకేతికత, సామాజిక సంక్షేమం వంటి ప్రధాన రంగాల్లో ప్రాధాన్యతలను నిర్ణయించనుంది. ప్రజల అభిప్రాయాలతో తెలంగాణ అభివృద్ధి దిశ స్పష్టమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగులు తప్పనిసరిగా ఈ సర్వేలో పాల్గొనాలని సర్క్యులర్ ద్వారా ఆదేశాలు జారీ చేసింది. అలాగే ప్రతి కార్యాలయంలో సర్వే లింక్ మరియు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించి, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు. తెలంగాణ భవిష్యత్తు రూపకల్పనలో ప్రభుత్వ యంత్రాంగం చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సర్వేలో ప్రజలు, ఉద్యోగులు ఈనెల 25వ తేదీ వరకు పాల్గొనవచ్చని కలెక్టర్ మను చౌదరి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ttp://www.telangana.gov.in/telan-ganarising/ లింక్ ద్వారా తమ సూచనలను నమోదు చేయవచ్చని వివరించారు.

**ప్రజల భాగస్వామ్యమే తెలంగాణ భవిష్యత్తు**

విజన్-2047 సర్వే ద్వారా ప్రభుత్వం ప్రజల ఆలోచనలు, సూచనలు ప్రతిబింబించే సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించనుంది. ప్రతి పౌరుడు ఇచ్చే ఒక్క అభిప్రాయం కూడా భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి పునాది కావచ్చని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు.

ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన

# అంబేద్కర్ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి



మొదటిపేజీ తరువాయి... నగరంలో ఉన్నత న్యాయ విద్య అభ్యసించి, ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు.నేను నా జీవితాంతం అంబేద్కర్ చూపిన బాటలోనే పయనిస్తాను,అంబెడ్కర్ ఆశీర్వాదంతోనే నేను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యానన్నారు. అంబేద్కర్ జ్ఞాపకార్థం వారిని గౌరవిస్తూ వారు నివసించిన ఇంటిని మ్యూజియంగా మార్చి సమర్థవంతంగా నిర్విహిస్తున్న భారత ప్రభుత్వానికి నా ధన్యవాదాలు అని తెలిపారు.ఆయన వెంట తెలంగాణ శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి. నర్సింహా చార్యులు, స్పీకర్ ఓ ఎస్ డి పి. వెంకటేశం, అధికారులు తదితరులు ఉన్నారు.



# వేటకు వెళ్లి అదృశ్యమైన వ్యక్తి మృతి...

యాలాల, మేజర్ న్యూస్(అక్టోబర్ 14) : వేటకు తన మిత్రుడితో వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటనలో వ్యక్తి విద్యుత్ షాక్ కు గురి కావడంతో మృతి చెందిన ఘటన యాలాల మండల పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే...యాలాల మండల పరిధిలోని అన్న సాగర్ గ్రామానికి చెందిన గురుదోట్ల శేఖర్(40) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల తొమ్మిదవ తేదీ గురువారం నాడు బానాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్

పెట్యానాయక్‌తో కలిసి షికారు(వేట)కు వెళ్ళాడు.శేఖర్ తిరిగి రాకపోవడంతో బంధువులు చుట్టుపక్కల ఎంత వెతికినా ప్రయోజనం లేకపోయింది.శేఖర్‌కు భార్య కవిత,కుమారుడు ఉన్నారు. శేఖర్ భార్య కవిత సోమవారం (13-10-2025) నాడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు మండల పరిధిలోని బానాపూర్ లోని సర్వే నెంబర్ 52 లోని నీరటి శాఖప్పా,నీరటి రాజు పొలంలో పంటలు నాశనం చేస్తున్న అడవి పందుల రక్షణ కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలు తగిలి మరణించిన మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మృతిని సమీపంలో నాటు తుపాకీ తో పాటు టార్చ్ లైట్ ఉన్నట్లు ఎస్ఐ విఠల్ తెలిపారు.మృతుడు శేఖర్



మృతికి గల కారణాలను తెలుసుకొని అతని మృతి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# మీసేవా కేంద్రాలలో దరఖాస్తుల ధరల పట్టిక ఏర్పాటు చేయాలి...

- అప్లికేషన్ దరఖాస్తు దారుడికీ ఇవ్వొద్దు...
- పరిగి మండల తహసీల్దార్ వెంకటేశ్వరీ...



మీసేవ నిర్వాహకులతో మాట్లాడుతున్న పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరీ.

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):** మీసేవా కేంద్రాలలో దరఖాస్తుల ధరల పట్టిక ఏర్పాటు చేయాలని అప్లికేషన్ దరఖాస్తు దారుడికి నేరుగా పత్రాలు ఇవ్వొద్దనీ పరిగి మండల తహసీల్దార్ వెంకటేశ్వరీ అన్నారు. పరిగి మండల పరిధిలో నిర్వహించే మీ సేవా కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....మీసేవా కేంద్రాలలో దరఖాస్తుల రేటు జాబితాను ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేశారు అన్ని దరఖాస్తులను కార్యాలయంలో రిజిస్టర్‌తో పాటు మాత్రమే సమర్పించాలని ఆదేశించారు. దరఖాస్తుదారుని చేతికి ఇవ్వవద్దని ఆదేశించారు. అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిస్తే సంబంధిత మీ సేవ కేంద్రాలను సీజ్ చేయబడుతుందని హెచ్చరించారు. గ్రామ పాలన అధికారులు మరియు ఆర్ఐ లు సకాలంలో అన్ని రకాల ధ్రువపత్రాలకు విచారణలను పూర్తి చేయాలని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ లు విజయేందర్, అనిల్ బాబు, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, ఆర్ ఐ దివ్య, సర్వేయర్ కిరణ్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

**కళ్యాణంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, భక్తులు**



**శామీర్ పేట,మేజర్ న్యూస్(అక్టోబర్, 14)**

శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేటలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో 8వ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా యాష్కి కుటుంబ సభ్యులు, గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిపారు.

ఈ కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం అమ్మవారికి ఘటం తీసుకువెళ్లారు. అనంతరం భక్తుల కోలాహలం, వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య అమ్మ వారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారికి సూర్య బోనం సమర్పించారు. భక్తులు ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయానికి వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు విచ్చేసి ఎల్లమ్మ అమ్మవారును అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు.

**పెద్ద ఎత్తున భక్తులకు అన్నదానం....**

కాగా శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో 8వ వార్షికోత్సవం సందర్భంగా యాష్కి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ఎల్లమ్మ ఆలయానికి వచ్చిన భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT. SHADNAGAR**

I.A. No. 142 Of 2024
In
O.S.No. 78 of 2019

Between:
G.Gopal Yadav
...Petitioner/ Plaintiff
And
Prakruthi Avenues Pvt. Ltd
...Respondent/ Defendant

**RESPONDENT/DEFENDANT:**
Prakruthi Avenues Pvt. Ltd. (a Venture of White Field @ Shadnagar) Represented by its Managing Director, Ganesh s/o Not known, age. 54 years, Occ. Business, O/o Flat No. 201, 2nd Floor Vasu Heights, Opp: Care Hospital, Gachibowli, R.R.District. Please take notice that the petitioner/Plaintiff filed above I.A for Section % of Limitation Act against the Respondent/ Defendant the said I.A No 142/2024 posted on 29-10-2025, for your appearance. You the Respondent /Defendant directed you appear before this Hon'ble court, on 29-10-2025, at 10-30 AM either in person or through an advocate duly instructed by you, failing which the matter will be adjudicated accordance to Law.

Sd/-
(By order of the court)

**N. SHASHI KANTH**
Advocate
H.No 8-6-58, Padmavathi Colony, Mahabubnagar Telangana State
**Cell. 9912192786, 8328312481**
Date: 14-10-2025
Place: Mahabubnagar

# అధికారులను కదిలించిన "సూర్య కథనం"

▶▶ అప్పారెడ్డిపల్లి శివారులోని అక్రమ వెంచర్‌ను పరిశీలించిన ఎంపిఒ, పంచాయతి కార్యదర్శి

▶▶ లేఅవుట్‌కు సంబంధించిన అనుమతులు 3రోజుల్లో సమర్పించాలని నిర్వాహకులకు నోటీసుల జారీ

▶▶ అక్రమ వెంచర్ ఏర్పాటును సూర్య వెలుగులోకి తేవడం పట్ల కొనుగోలుదారులు, స్థానికుల్లో ఆనందం



గ్రామ పంచాయతీ కార్యాలయము : అప్పారెడ్డిపల్లి
మండలము మాడ్గుల, రంగారెడ్డి జిల్లా
అక్రమ లే అవుట్ నోటీసు

లేఖ సంఖ్య GP:APRDP/Layouts /01/2025 తేదీ. 14.10.2025

విషయము : అక్రమ నిర్మాణములు – లే అవుట్ – గ్రామ పంచాయతి అప్పారెడ్డిపల్లి పరిధిలోని సర్వే నెం.117/3, 117ఇ లో 4-00 ఎకరములు భూమి యందు మీరు అక్రమముగా చేయుచున్న లేఅవుట్ నిర్మాణము పనులు నిలుపుదల చేయుట - గురించి.

సందర్భము : 1. తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం – 2018 , సెక్షన్ 113
2. G.O.Ms.No.67, PR&RD (Pts-IV) Dept, Dt.26.02.2002.

పై విషయ సందర్భము ననుసరించి తమరికి శ్రీ. కొత్త సుప్రీత్ రెడ్డి S/o కొత్త మనోహర్ రెడ్డి గారు గ్రామ పంచాయతి అప్పారెడ్డిపల్లి గ్రామములో సర్వే నెం.117/3, 117ఇ లలో4-00 ఎకరములు మీరు లే అవుట్ నిర్మాణము పనులు గ్రామ పంచాయతికి అనుమతి లేకుండా మీరు చేయుచున్న లే అవుట్ అభివృద్ధి నిర్మాణ పనులు చట్టరీత్యా వ్యతిరేకము.

కానీ శ్రీ. కొత్త సుప్రీత్ రెడ్డి S/o కొత్త మనోహర్ రెడ్డి గారు గ్రామ పంచాయతి కి ఎలాంటి అనుమతి పత్రాలు సమర్పించకుండానే సర్వే నెం.117/3, 117ఇ లో ఎకరములు 4-00 లే అవుట్ అభివృద్ధి పనులు చేయుచున్నారు . కావున ఇట్టి నోటీసు అందిన (03) రోజులలో సదరు లే అవుట్ నిర్మాణ పనులను నిలుపుదల చేయించవలసిందిగా తెలియజేయుచున్నాము.

లేనిచో పై సందర్భము (1) లో చూపిన ద్వారా ఆదేశించిన ప్రకారం మరియు తెలంగాణ పంచాయతి రాజ్ చట్టము 2018 లోని సెక్షన్ 113 లో చూపిన ప్రకారము గ్రామ పంచాయతి అప్పారెడ్డిపల్లి గ్రామములో మీరు చేయుచున్న సర్వే నెం.117/3, 117ఇ లో ఎకరములు 4-00 లో అవుట్ అభివృద్ధి పనులు నిలుపుదల చేసి లే అవుట్ కి సంబంధించిన దస్తావేజులు నాలా మరియు HMDA నుండి పొందిన సాంకేతిక అనుమతి పత్రములు సంతకము చేసి అధీకృత అధికారికి సమర్పించగలరు. లేనిచో ఇట్టి లే అవుట్ అక్రమమైనదిగా భావించి లే అవుట్ నందు జరిగిన అభివృద్ధి పనులను గ్రామ పంచాయతీ చే తొలగించడమే గాకుండా అందుకు అయిన వ్యయమును మీచే రాబట్టబడును అంతేగాకుండా మీ వల్ల గ్రామ పంచాయతికి ఆర్థికముగా నష్టము జరిగినట్లుగా భావిస్తూ తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం – 2018 , సెక్షన్ 113 మరియు G.O.Ms.No.67, PR&RD (Pts-IV) Dept, Dt.26.02.2002 ప్రకారము చట్ట పరమైన చర్యలు గైకొనబడును. మీకు జరిగే ఆర్థిక నష్టమునకు గ్రామ పంచాయతి ఎటువంటి బాధ్యత వహించదు.

పంచాయతి కార్యదర్శి
గ్రా.పం. అప్పారెడ్డిపల్లి
మండలము మాడ్గుల, రంగారెడ్డి

కు,
శ్రీ. కొత్త సుప్రీత్ రెడ్డి S/o కొత్త మనోహర్ రెడ్డి గారికి,

దిని ప్రతి :
1. శ్రీయుత మండల పంచాయతి అధికారి, మాడ్గుల మండలము గారికి తగు సమాచారార్థమై సమర్పించనైనది.
2. శ్రీయుత డివిజనల్ పంచాయతి అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్ గారికి తగు సమాచారార్థమై సమర్పించనైనది.

అక్రమ వెంచర్ నిర్వాహకులకు పంచాయతి కార్యదర్శి జారీ చేసిన నోటీసుప్రతి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 14): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి శివారు 117 సర్వే నెంబర్‌లోని 4 ఎకరాల భూమిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండనే కొందరు రియాల్టర్లు కంగా హద్దురాళ్ళు పాతి ప్లాట్లు విక్రయాలకు తెరలేపిన విషయాన్ని " అప్పారెడ్డిపల్లి జి.పి శివారులో యదేచ్ఛగా అక్రమ వెంచర్ " అన్న శీర్షికన మంగళవారం సూర్య దినపత్రిక వెలుగులోకి తెచ్చింది. దీంతో రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంటనే స్పందించి అక్రమ వెంచర్‌ను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని మండల పంచాయతి అధికారికి ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు మంగళవారం మాడ్గుల మండల పంచాయతి అధికారి, ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి కార్యదర్శి వినోద్ , సిబ్బందితో కలిసి మధ్యాహ్నం అప్పారెడ్డిపల్లి శివారులోని 117 సర్వే నెంబర్‌లో ఏర్పాటుచేసిన అక్రమ వెంచర్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిఓ వేజన్న మాట్లాడుతూ అప్పారెడ్డిపల్లి రెవెన్యూ శివారు సర్వే నెంబర్లు 117/3, 117/ఇ నందు 4ఎకరాల భూమిలో వెంచర్ ఏర్పాటుచేసిన కొత్త సుప్రిత్‌రెడ్డి అనే వ్యక్తికి నాలా కన్వర్షన్, హెచ్‌ఎండిఏ అప్రూవల్ తదితర ప్రభుత్వ అనుమతులు ఉంటే 3రోజుల్లో మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని, లేని పక్షంలో హద్దురాళ్ళు, లేఅవుట్‌లో ఏర్పాటుచేసిన రోడ్లను తొలగించడం జరుగుతుందని, ఇట్టి ఖర్చును కూడ సదరు వెంచర్ నిర్వాహకుడే భరించాల్సి వుంటుందని పంచాయతి కార్యదర్శి ద్వారా నోటీసులు పంపినట్లు తెలిపారు. అక్రమ వెంచర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. కాగా త్రిబుల్ ఆర్ లోపల, ఫోర్త్ సిటికి ఆనుకొని, అతి తక్కువ ధరకే ప్లాట్లు అంటూ కొనుగోలుదారులను బురిడి కొట్టించజూసిన అక్రమ వెంచర్ గురించి సూర్య దినపత్రిక వెలుగులోకి తేవడం పట్ల కొనుగోలుదారులతో పాటు స్థానికుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది.





వెంచర్‌లో హద్దురాళ్ళు, రోడ్లను పరిశీలిస్తున్న ఎంపిఓ, పంచాయతి కార్యదర్శులు

## షాట్‌పుట్ త్రో ఆటలో రెండవ స్థానం గెలుకున్న రామ్మోహన్...





మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) : గుజరాత్ రాష్ట్రంలోని సూరత్4వ నేషనల్ వెటర న్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ చాంపియన్ షిప్ సూరత్ 2025 పేరిట జాతీయ స్థాయి మాస్టర్ వెటర్న్ స్పోర్ట్స్ మీట్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన 600 మందికి పైగా అథ్లెటిస్ వివిధ రకాలలో జరిగిన పోటీలలో మణికొండ మున్సిపల్‌లోని బాల్ బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు జి. రామ్మోహన్ రావు 11.5 మీటర్స్ షాట్ పుట్ త్రో ఆటలో పాల్గొని రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు అందె లక్ష్మణ్‌రావు ఆయనను కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛీప్ ఆలస్యం నవీన్‌కుమార్, ముఖ్య కార్యదర్శి వి. శ్రీనివాస్‌రావు, కోశాధికారి హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీ మండల కార్యవర్గం ఎంపిక



మహేశ్వరం,మేజర్ న్యూస్ (అక్టోబరు 14): బీజేపీ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు టి యాధిష్ తెలి పారు. మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. బీజేపీ మండల ఉపాధ్యక్షులుగా యాదగిరి( నాగారం), రూప్‌సింగ్ (పెద్దమ్మతండా), విద్యా సాగర్‌రెడ్డి (తుమ్మలూర్) , మమత ముదిరాజ్( చిన్న తూప్రా), చిన్నరెడ్డి (నాగిరెడ్డిపల్లి), ప్రధాన కార్యదర్శులుగా బి ఉపేందర్( డబిల్‌గూడ), వి. శ్రావణ్( మహేశ్వరం), కార్యదర్శులుగా అనితనాయక (పెద్దమ్మతండా), దేవేందర్( నాగారం), శ్రీనివాస్ (అమీర్‌పేట్), శ్రీనివాస్‌రెడ్డి (మాణిక్యమ్మగూడ); నర్సింహ్మ(పోరండ్ల), కోశాధికారిగా అనంద్‌గౌడ్(కల్వకోల్), కార్యవర్గ సభ్యులుగా మల్లేష్ (రామచంద్రగూడ), సురేందర్‌చారి( నాగిరెడ్డిపల్లి), కరుణకర్(పెండ్యాల), బాల్‌రాజ్(పులిమక్త),రాజవర్ధన్‌రెడ్డి (పెండ్యాల) ,దానయ్య( నాగారం)లను ఎన్నుకున్నట్లు యాధిష్ తెలిపారు.

# పోషక విలువలు కలిగిన సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

▶▶ చేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ అభియాన్ కార్యక్రమం ▶▶ ముఖ్య అతిధిగా హాజరై గర్భిణీలు, తల్లులు, కిషోరబాలికలకు పోశకాహార ప్రాముఖ్యతను వివరించిన షాద్‌నగర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఉదయ

▶▶ అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లతో కలిసి గర్భీనీలకు సామూహిక శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేసిన సిడిపిఓ





నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 14): పోశక విలువలు కలిగిన పండ్లు, ఆకుకూరలు, పాలు, కూరగాయలు, గుడ్లు వంటి సమతుల ఆహారంతో రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తుందని ఐసిడిఎస్ షాద్‌నగర్ సిడిపిఓ ఉదయ అన్నారు. తల్లులు, బాలింతలు, గర్భిణీలు, కిషోరబాలికలంతా పోశకాహార ప్రాముఖ్యతను గుర్తించి సమతుల ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. నందిగామ మండలం చేగూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోశణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ఉదయ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు, కిషోరబాలికలకు అందిస్తున్న పథకాలు, సదుపాయాలను వివరించారు. అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతంతో పాటు 6, 7 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని సిడిపిఓ చేతులమీదుగా జరిపించారు. అనంతరం పాఠశాలకు చెందిన 8,9, 10 తరగతులకు చెందిన కిషోరబాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిబాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు శివలీల, స్వర్ణలత, మంజుల, సంతోష, ప్రేమలత, సుజాత, మణెమ్మ,, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లులు, గర్భిణీలు, కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో కీలక మార్పులు తేవాలి

–విద్యా కమిషన్ ఛైర్మెన్‌ను కలిసిన ఎస్ఎస్ఎఫ్ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 14): విద్యావ్యవస్థలో కీలక మార్పులు చేయాలని తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మెన్ ఆకునూరి మురళిని మంగళవారం సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాన్సువాడ వేదాంత్ మౌర్యా మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని, యాజమాన్యం అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేధనను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఎస్ఎస్ఎఫ్ తరపున అనుమతులు లేని పాఠశాలలను, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలు, పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తమరు విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి అభినందనీయమన్నారు. విద్యాకమిషన్ ఛైర్మెన్ స్పందిస్తూ....విద్యావ్యవస్థ బలోపేతంలో భాగంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేసి చక్కాదిద్దుతామని హామీ ఇచ్చారు.

# శ్రీరామ కాలనీ సమస్యలను పరిష్కరించండి

★ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరిన జల్‌పల్లి బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, కాలనీ సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ మైనారిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు షేక్ అఫ్జల్, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, జల్ పల్లి బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ మంగళవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మీర్పేట్ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి జల్ పల్లి మున్సిపాలిటీ సమస్యలను వివరించారు. మున్సిపాలిటీకి నిధుల కొరత చాలా ఉందని, దీంతో ఇక్కడ అభివృద్ధి కుంటటపడిందన్నారు. ముఖ్యంగా జల్ పల్లి గ్రామం, శ్రీరామ కాలనీలో డ్రైనేజీ, రోడ్ల సమస్య ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఎమ్మెల్యేకు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకొని, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి శ్రీరామ కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తానేప్పుడు అడ్డుపడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయకుండా అడ్డుపడుతుందని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జల్ పల్లి మున్సిపాలిటీకి అనేక నిధులు మంజూరు చేయించి, అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. త్వరలో మున్సిపాలిటీని సందర్శించి, అక్కడి అభివృద్ధిపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మారుతి,మహదేవ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ డిజిపికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ శుభాకాంక్షలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 14): తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన బి. శివధర్‌రెడ్డిని మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసినట్లు బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు డిజిపిని తన చాం బర్‌లో ఫుడ్ కమీషన్ ఛైర్మన్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు శ్రీకాంత్ వివరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పకడ్బంది చర్యలు చేపట్టి ప్రజలకు శాంతియుత జీవనం అందించడానికి పోలీసుశాఖ అంకితభావంతో కృషిచేయాలని ఫుడ్ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి డిజిపిని కోరినట్లు శ్రీకాంత్ వెల్లడించారు.

# తగ్గేదే లే....

- అడిషనల్ ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఆగని అక్రమ ఇసుక రవాణా
- పట్టపగలు ట్రాక్టర్లతో ఇసుకను తోడుతున్న అటువైపు కన్నెత్తి చూడని సంబంధిత శాఖ అధికారులు
- ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోకపోవడంపై అంతర్యం ఏమిటి....?





**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):** ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఇసుక మాఫియా మాత్రం తగ్గడం లేదు. ఎంతమంది అధికారుల కు తమపై ఫిర్యాదు చేసిన తమను ఏం చేయలేరని ఇసుక మాఫియా అధికారులకే సవాలు విసురుతు న్నారు. పట్టపగలు యదేచ్ఛగా ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక మాఫియా అక్రమంగా ఇసుక తరలిస్తు న్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏముందోనని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరుతూ సో మవారం వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్ మహంతిపూర్ గ్రామస్థులు వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పి రాములు నాయక్‌కి ఫిర్యాదు చేశారు. కానీ ఇసుక మాఫియా మాత్రం అదేమీ పట్టించుకోకుండా మంగళవారం తమ వ్యాపారాన్ని యధావిధిగా కొనసాగించారు. మహంతిపురం గ్రామస్తులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని పలుమార్లు ఎంతో మంది అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎవరూ కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేద ని ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుకను తీసుకెళుతున్న అడ్డుకోవాల్సిన అధికారులు పట్టించుకోకుంటే తాము ఇంకెవరి దగ్గరికి వెళ్లి తమ బాధను చెప్పుకోవాలో.. తెలియడంలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ చొరవ తీసుకొని తమ గ్రామంలో జరుగుతున్న ఇసుక రవాణాను అరికట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.







## అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలంతో పాటు
## నిధులు మంజూరు చేయాలని వినతి...



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న దళిత సంఘాల నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14)**

అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలంతో పాటు నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు, దళిత సంఘాల మండల అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని దళిత సంఘాల నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ భవన నిర్మాణానికి 3 ఎకరాల స్థలం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు రవీందర్ నాయక్, మండల దళిత సంఘాల నాయకులు నాగని ఎల్లయ్య, జిల్లెల చంద్రయ్య, గజ్జి కృష్ణయ్య, ఇదిగల్ల శ్రీనివాస్, రాములు, లేగల నరసింహులు, కొమ్ము శ్రీనివాస్, బాలకిష్టయ్య, పుర్ర బాబు, భాస్కర్, అంతారం దగ్గుల కృష్ణయ్య, బక్కని రాములు, పోతగల కృష్ణ, దొమ్మ వెంకట్, బక్కని శ్రీనివాస్, వెంకటయ్య, దొమ్మ రమేష్, ప్రభాకర్, రాములు, నల్లమల మొగులయ్య, మేకుల భీంసేన్, భీమయ్య, నాగని మనోజ్, నాగని మురళి, దొమ్మ గణేష్, కే మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే తాండూరులో బీసీల సన్నాహక సమావేశం

- బీసీజేఏసి ఆధ్వర్యంలో భారీ సమావేశం



**తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):**
తాండూరు పట్టణంలో నేడు బుధవారం నాడు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సన్నాహాక సమావేశం ఏర్పాటు చేసినట్లు జాతీయ బీసీ సంఘం కార్య వర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ పేర్కొన్నారు ఈ సమావేశం టౌన్‌లోని పాత కుంటలో గల వినాయక పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు ఈ నెల 18వ తేదీన నిర్వహించే బంద్ గురించి, బీసీ రిజర్వేషన్ లపై హైకోర్టు ఇచ్చిన స్టే, తో పాటు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్, తదితరవిషయాల గురించి చర్చించడం జరుగుతుంది అని అన్నారు. ఇప్పటికే బీసీ బంద్ గురించి తాండూరు డివిజన్ కురువ సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది అని అన్నారు. మిగిత సంఘాలు కూడా ముందుకు వచ్చాయి అని రాజ్ కుమార్ పేర్కొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎన్నారైల విరాళం...



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14)**

కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి ఎన్నారైలు బియ్యని రాఘవేందర్ రెడ్డి రూ.1లక్ష, భార్గవ్ చౌహన్ రూ.25వేలు శివాలయానికి విరాళంగా అందించడం జరిగింది. విదేశాలో ఉంటూ ఆలయ అభివృద్ధి కోసం విరాళామందించిన ఎన్నారై లను పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన అన్నారు. విదేశాల్లో ఉంటూ ఆలయ నిర్మాణానికి విరాళామందించిన ఎన్నారై లను ఎంతోమంది ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

# పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన వారికి పదవులు...

- కార్యకర్తల అభిప్రాయ సేకరణతోనే డిసిసి అధ్యక్షుని ఎన్నిక
- ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):**
పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన వారికి పదవులు లభిస్తాయని కార్యకర్తల అభిప్రాయ సేకరణ తర్వాతే డిసిసి అధ్యక్షుడినీ ఎన్నుకోవడం జరుగుతుందని ఏఐసీసీ పరిశీలకులు సూరజ్ సింగ్ ఠాగూర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి కుల్కచర్ల మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడికి సంబంధించిన అభిప్రాయ



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్

సేకరణ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీ సెల్ నాయకులు బెల్లయ్య నాయక్, టీపీసీసీ ఉపాధ్యక్షులు నీలిమ, వేణు గౌడ్ డిసిసి ఉపాధ్యక్షు డు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండా : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## “లెనిన్ నగర్ నివాసి సత్యనారాయణ రెడ్డికి రూ.18 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత”



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎల్లప్పుడూ అండదండగా ఉపయోగపడుతుందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లేనిన్ నగర్ కు చెందిన హారిక తండ్రి సత్యనారాయణ రెడ్డికి రూ.18 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి జిల్లెల గూడ క్యాంపు కార్యాలయంలో బాధితులకి అందజేశారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అండగా నిలుస్తున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి మరోసారి సానుభూతిని చాటారు. ప్రజల సమస్యలు తెలుసుకొని, అవసరమైన సహాయం అందించడంలో ఎప్పుడూ ముందుండే నాయకురాలిగా సబితా ఇంద్రారెడ్డిని స్థానికులు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, సిద్దాల బీరప్ప, సునీత బాలరాజ్, పంతంగి మాధవి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి : వైద్యాధికారి ప్రియాంక



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14): వ్యక్తి శ్వాస తీసుకోవడం నిలిచిపోయినప్పుడు, గుండె కొట్టు కోవడం ఆగిపోయినప్పుడు వ్యక్తి యొక్క ప్రాణాన్ని కాపాడడానికి చేసే ప్రక్రియ సిపీ ఆర్ పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని యాచారం మండల వైద్యాధికారి ప్రియాంక తెలిపారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల, కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు సిపిఆర్ పై వైద్య బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ... ఈ నెల 17వ తేదీ వరకు సీపీఆర్ అవగాహన కార్యక్రమాలు మండల కేంద్రంలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సి పి ఆర్ ( కార్డియో పల్మోనరి రిససిటేషన్ ) పై అవగాహన పెంచుకోవడంతో ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలు ఈ చికిత్స ద్వారా కాపాడవచ్చునని అన్నారు. మనిషి బొమ్మతో విద్యార్థుల ఎదుట సిపిఆర్ నిర్వహించి, విద్యార్థులతో చేయించారు. రెండు చేతులతో ఛాతి మధ్యలో నిమిషానికి 100 నుంచి 120 సార్లు గట్టిగా వేగంగా నెట్టాలని, ఇలా చేయడం వల్ల మెదడుకు, అవయవాలకు ఆక్సిజన్ అధికంగా రక్తాన్ని ప్రవహించేలా చేసి, శ్వాస అంది, గుండె కొట్టుకోవడం ప్రారంభిస్తుందని, అందుబాటులో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్తే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే ఇలాంటి ప్రథమ చికిత్సల పై అవగాహన పెంచుకుంటే, తోటి వారికి సాకారం అందించడమే కాకుండా, ఆకస్మిక మరణాలు తప్పించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్కృష్ట అవార్డుకు ఎంపికైన హెూంగార్డు మూలి కృష్ణ



యాచారం,మేజర్ న్యూస్ (అక్టోబర్ 14 ) : యాచారం మండల కేంద్రంలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన మూలి కృష్ణకు పోలీస్ శాఖలో అరుదైన సేవలు అందిం చినందుకు ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారం అందించారు. మూలి కృష్ణ సామాన్య కుటుంబంలో జన్మించి చిన్న వయసులోనే పోలీస్ హెూం గార్డు వృత్తిలో చేరారు. భద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించారు. వృత్తిని దైవంగా భావించి విధులు నిర్వహించిన మూలి కృష్ణను, విధుల్లో ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేశారు. పురస్కారాన్ని మంగళవారం తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మూలి కృష్ణకు అందించి అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణ తన ఆనందాన్ని పంచుకుంటూ, పలు సందర్భాల్లో విధుల్లో చాకచక్యంగా వ్యవహరించినందున ఈ పురస్కారం తనకు లభించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాగే విధులు నిర్వహించి, మరిన్ని మన్ననలు పొందుతానని తెలిపారు. ఈ సందర్భంగా కుర్మిద్దగ్రామస్తులు కృష్ణ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ, అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:14): మంగళవారం నాడు ఉదయం స్థానిక ఎం పి డి ఓ. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ అద్యక్షనలో జరిగిన ధిస మావేశంలో ఎం పి డి ఓ. మాట్లాడుతూ మండలములోని అన్ని గ్రామాల కార్యదర్శుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎలా జరుగుతు న్నాయి అని ఆయన ప్రశ్నించారు. మీ మి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు అన్ని విధాలా సర్దిచెప్పి వారిని ఉత్తేజ పరిచే విధంగా సహాయ చర్యలు తీసుకోవాలి అని ఆయన అన్నారు. కాని ఏ గ్రామములో నైనా ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ఇళ్లు నిర్మించి ఉంటే వాటిపై దృష్టి పెట్టా లాని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. కొన్ని గ్రామాలలో నాకు ప్రభుత్వ నిబంధనల ను కాతరు చెయ్యకుండా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నారని నాకు తెలిసిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లు నిర్మించి ఉంటే వాటిపై కటిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే మి మి గ్రామాలలో తాగునీటి సరఫరా, కానీ శానిటేషన్, ఇంటి పన్నులు, కరెంట్ ఛార్జీలు, మరియూ ఉపాధి హామీ పథకం లో పనిచేయుచున్న కూలీల ఆధార్ కార్డు లను అప్డేట్ చెయ్యండి, ఈ కే వై సీ పూర్తిచేయాలని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారి హనుమంత్ రెడ్డి, యు. సి. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## నార్సింగిలోని రేషన్ షాపులను స్థానికులకే కేటాయించాలి: మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామంలో ఉన్న రేషన్ షాపులను స్థానికులకు కేటాయించాలని మంగళ వారం రాజేంద్రనగర్ ఆర్డిఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్సింగి గ్రామంలో ఉన్న రేషన్ షాప్ 3వ నెంబర్, 4 వ నెంబర్ షాపులను స్థానికులకు కాకుండా గతంలో అధికారులు స్థానికేతురులకు కేటాయించారన్నారు. ప్రస్తుతం 3,4 రేషన్ షాప్ లను నిర్వహిస్తున్న రాజు నాయక్, శ్రవణ్ నాయక్ లు తప్పుడు ఆధారాలు చూపి రేషన్ షాపులను పొందారు అని ఆరోపించారు. వారు నార్సింగి కి గ్రామానికి చెందినవారు కారని ఒకరు మహబూబ్ నగర్, మరొకరు కరీంనగర్ చెందినవారు అని పేర్కొన్నారు. తప్పుడు ధృవ పత్రాలను చూపించి నార్సింగి లోని ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రేషన్ షాపులను వీరు అక్రమంగా పొందారు అని మండిపడ్డారు. నార్సింగి గ్రామంలో ఎస్టి సామాజిక వర్గం లోని చాలామంది నిరుపేదలు ఎలాంటి ఉద్యోగం లేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి పేదలకు ఈ రేషన్ షాపులను కేటాయించాలని ఆమె అధికారులను కోరారు. స్థానిక మహిళలు లక్ష్మి సంతోషి లతో కలిసి మంగళవారం ఆర్డిఓ కార్యాలయం లోని గిరిజ అధికారానికి ఫిర్యాదు చేశామన్నారు. త్వరలోనే ఆర్డిఓ అధికారులు పూర్వాపురాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు.

## బిజెయంసిలోని అపరిశుభ్రంగా ఉన్న హోటళ్లపై కొరడా ఝుళిపించిన అధికారులు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) పేరు గొప్ప ఊరు దిబ్బలా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హోటళ్ల నిర్వహణ ఉండ డంతో. కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట హంగు ఆర్భాటాలతో కస్టమర్లను ఆకర్షించుకుంటూ . ఆకాశాన్ని తాకేలా ధరలను పెట్టి నాసిరకం ఆహార పదార్థాలను వినియోగదారులకు హోటల్ లో యజమానులు అందజేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని ఎంతో పేరుగాంచిన ఉడిపి రాఘువేంద్ర హోటల్లో ఇడ్లీలో పురుగులు రావడంతో కమిషనర్ హోటల్ నిర్వహణపై తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పలు హోటలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రంగా ఉన్న హోటల్ లపై కార్పొరేషన్ అధికారులు జరిమానాలు విధించారు. ఇందులో భాగంగా ఉడిపి శ్రీకృష్ణ గ్రాండ్ హోటల్ యజమానికి 28 వేల రూపాయల జరిమానాలను వేశారు. ఈ మేరకు కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హోటల్ నిర్వాహకులు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహార పదార్థాలను సరఫరా చేయాలని లేనియెడల వాటిని గుర్తించి జరిమానాలతో పాటు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, మున్సిపల్ సిబ్బంది రామాంజనేయులు, మల్లేష్, యాదగిరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

▶▶ మాజీ ఎమ్మెల్యేతో కలిసి ఇద్దరు మృతుల కుటుంబాలకు రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేసిన ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పిటిసి దశరథ్నాయక్



కడ్తాల్, మేజర్న్యూస్ (అక్టోబర్ 14): కడ్తాల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఇద్దరు మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు మంగళవారం కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామపంచాయతికి చెందిన నేనావత్ సోమ్లా గుండెపోటుకు గురై మంగళవారం మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్యాదవ్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్నాయక్ సోమ్లానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఈనెల 13న కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన జల్కం శేఖర్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని వారు శేఖర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జర్పుల రాధాక ఋష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దశరథ్నాయక్ మృతుడి కుటుంబీకులకు అందజేసి భరోసానిచ్చారు. నివాళులర్పించినవారిలో ముదివెన్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కాశీనాథ్ రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు జోగు వీరయ్య, సేవ్య నాయక్, వెంకటయ్య, హరిచంద్ నాయక్, శ్రీను నాయక్, పొట్టి శ్రీను, వినోద్, గోపాల్, మహేష్, శంకరయ్య, సక్రు, సిహెచ్ మహేష్ , శ్రీకాంత్, చందర్, శంకర్ నాయక్, వెంకటేష్ , ముత్యాలు, బిక్షపతి, సురేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛ విద్యాలయ వాహనాన్ని ప్రారంభించిన ఎంపీ కొండా



మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 14).** పరిగి పట్టణంలో "స్వచ్ఛభారత్ శ్రేష్ఠభారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి బాత్రూంలని శుభ్రం చేయడం కొరకు ఒక స్వచ్ఛభారత్ వాహనాన్ని పరిగి పట్టణ మరియు మండలానికి అందుబాటులోకి తీసుకొచ్చి మంగళ వారం పరిగి పట్టణంలో జెడ్పీహెచ్ఎస్ నంబర్ 2 పాఠశాల లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు సరైనటువంటి మూత్రశాలలు పూర్తిగా లేకపోవడం ద్వారా అంత బహిరంగ ప్రదేశాలలో మూత్ర విసర్జన చేయడం మంచిది కాదన్నారు. విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి తన వంతు సహాయకంగా ముందస్తుగా కొన్ని బాత్రూమ్స్ కచ్చితంగా ఏర్పాటు చేయడానికి కొరకు నిర్ణయించుకొని వారికి స్వచ్ఛత పైన అవగాహన కలిగి ఉండే విధంగా విద్యార్థుల ఇబ్బందిని తెలుసుకుని దేశం ఎప్పుడైతే పరిశుభ్రంగా ఉంటుందో అప్పుడు ఈ దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. నరేంద్ర మోదీ పిలుపును అందరూ గమనించి ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మన పరిసర ప్రాంతాలు మన విద్యాలయాలు మన ఆలయాలు అన్నిటిని కూడా శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. వ్యక్తిగతంగా శుభ్రతను పాటించినప్పుడే మనకు వివిధ రోగాల బారిన పడకుండా మంచి ఆరోగ్యం తో ఉన్నప్పుడే కుటుంబంతో ఆనందంగా ఉండటానికి అవకాశం ఉంటుందన్నారు. విషయాన్ని పిల్లలకు తెలియజేస్తూ కచ్చితంగా నా జీవితం అంతా కూడా ప్రజలకు పరిశుభ్రత పైన పూర్తి అవగాహన కలిగించడమే నా యొక్క ముఖ్య ఉద్దేశం దానికోసం ఈరోజు స్వచ్ఛభారత్ వాహనాలను ప్రతి మండలానికి ఒకటి ఏర్పాటు చేసి విద్యార్థులకు సరైనటువంటి మూత్ర విసర్జన శాలలను శుభ్రంగా ఉంచడానికి ప్రయత్నిస్తూ ప్రజల సేవలో అంకిత భావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్టా పరమేశ్వర్ రెడ్డి, కేవస్ ర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండలింటి రామచంద్రయ్య, పరిగి పట్టణ అధ్యక్షులు గుండెపల్లి బాలకృష్ణారెడ్డి వివిధ మండల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




స్వచ్ఛ విద్యాలయ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

# డ్రగ్స్‌తో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం...

- మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు.
- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- సరదగా మొదలయితే సచ్చేదాకా వదలదు
- సైబర్ నేరాల పట్ల జాగ్రత్త గా ఉండాలి
- మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి



అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి.

మేడిపల్లి,మేజర్ న్యూస్(అక్టోబర్ 14): మాదక ద్రవ్యాలను వ్యసనంగా మార్చుకొని విద్యార్థులు, యువత వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి అన్నారు.డ్రగ్స్ రహిత' నగరంగా తీర్చిదిద్దడంలో భాగంగా మంగళవారం బోడుప్పల్ శ్రీ చైతన్య కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్యార్థులు బుద్ధిగా విద్య పై దృష్టి సారించాలి కానీ చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని,మత్తు పదార్థాలు సరదాగా మొదలైతే సచ్చేదాకా వదలవని అన్నారు.అందుకే వాటి జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సి ఐ గోవింద్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.నేటి సమాజం రెండు ప్రధాన సమస్యలు ఎదుర్కొంటున్న దని అందులో ఒకటి మత్తు పదార్థాలు కాగా రెండ వది సైబర్ నేరాలని, ఈ రెండింటిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ రోజురోజుకీ పెరుగుతున్న కొత్త టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించాలే తప్పా చెడు కోసం వినియోగించ చరాదని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా... నేరాలకు పాల్పడినా... వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయని సి ఐ గోవింద్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సింగ్ రావు, తిరుపతి,పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం...

- ముగిసిన బ్రహ్మోత్సవాలు....

**పరిగి. మేజర్ న్యూస్ (యూఅక్టోబర్ 14)**
పరిగి పట్టణంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళ వారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. కళ్యాణ మహోత్సవంకు పట్టణ ప్రజలు భారీగా హాజరయ్యారు. అనంతరం స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. మూడు రోజులు అధిక సంఖ్యలో భక్తులు భక్తి శ్రద్ధలతో బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.







# కష్టపడ్డ వారికే పార్టీ పదవులు..

- అందరి ఆమోదంతో డి.సి.సి ఎన్నిక
- ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్




మాట్లాడుతున్న ఏఐసిసి తరపున ఇన్చార్జిగా సూరజ్ సింగ్ ఠాగూర్.

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 14)**
కష్టపడ్డ వారికే పార్టీ పదవులు దక్కుతాయని అందరి ఆమోదంతో డి.సి.సి ఎన్నిక జరుగుతుందని ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ అన్నారు. పరిగి పట్టణంలోని వాసవి హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ జిల్లాస్థాయి సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం మంగళ వారం నిర్వహించారు. ఈ సమావే శానికి ఏఐసిసి తరపున ఇన్చార్జిగా సూరజ్ సింగ్ ఠాగూర్ స్థానిక ఎమ్మెల్యే టీఆర్ఆర్‌తో కలిసి హాజరై మాట్లాడుతూ.... వికారా బాద్ జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎన్నిక ప్రక్రియ పకడ్బందీగా చేపడతామన్నారు. డి.సి.సి పదవి పార్టీ కార్యకర్తల అభిప్రాయాల సేకరించి అభ్యర్థుల బలాబలాల లను పరిగణలోకి తీసుకొని చేపట్టడం జరుగుతుందని అన్నారు. పార్టీ బలోపేతానికి, పార్టీ విధేయులకే పార్టీ పగ్గాలు అప్పచెప్పడం జరుగుతుందని స్పష్టం చేశారు.డిసిసి అధ్యక్ష పదవి గురించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీ సెల్ నాయకులు బెల్లయ్య నాయక్, టీపీసీసీ ఉపాధ్యక్షులు నీలిమ, వేణు గౌడ్,శత్రు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నాగారం నుండి ఇతర ప్రాంతాలకు
# కుసుమ నూనె దిగుమతి చేయాలి..

- ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- నాగారంలో బిఎస్ఎన్ఎల్ 4జి టవర్ ను ప్రారంభించిన ఎంపీ




**ధారూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):** మండల పరిధిలోని నాగారం గ్రామం లో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల టవర్ ను మంగళవారం ప్రారంభించేందుకు వచ్చిన చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డితో భారతీయ నూనె గింజల సంస్థవారు మేలు రకమైన నువ్వులు,కుసుమలు వంగడాలను ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాగారం గ్రామం కుసుమలకు హబ్‌గా మారి ఇక్కడి నుంచే ఇతర ప్రాంతాలు దిగుమతి చేసుకునేలా మారాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సతీష్ కుమార్, సురేష్,ఝాన్సీ రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ తేజశ్రీ, నియోజకవర్గ నాయకుడు వడ్ల నందు,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, బిజెపి జిల్లా నాయకుడు కే.వివేకానంద రెడ్డి,బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రమేష్ కుమార్,నాయకులు కావలి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్......



మేడిపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14): పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మేడిపల్లి మండలం ప్రశాంత్ నగర్ కాలనీలో ఓ ఇంట్లో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు రైడ్ చేయగా పేకాట ఆడుతున్న వ్యక్తులు సంతోష్ కుమార్, సంతోష్, వీరన్న, గణేష్ లను అదుపులోకి తీసుకుని వారి నుంచి ఐదు వేల రూపాయల నగదు, ప్లేయింగ్ కార్డు,ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.వీరిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని సీఐ గోవింద రెడ్డి తెలిపారు.

# రైల్వే మినిస్టర్ అవుతా..!

▶▶ జూబ్లీ ఉపపోరులో పోరాడుతాం ▶▶ బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి రాజకీయాలకు సూటు కారు

▶▶ తాండూరులో మీడియాతో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) : రానున్న రోజుల్లో నేనే రైల్వే మినిస్టర్ అవుతానని చేవేళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంపీగా తాను మర్పల్లిలో ఇంటర్ సిటీ రైలు ఆపేలా కృషి చేశానని.. బషీరాబాద్‌లో రాయలసీమ ఎక్స్ ప్రెస్ ఆపేలా రైల్వే బోర్డును కోరడం జరిగిందని చెప్పుకొచ్చారు. కొద్ది వారాల్లోనే హుబ్లీ ఎక్స్ ప్రెస్ కూడా ఆపేలా కృషి చేస్తామని అన్నారు. గతంలో కాంగ్రెస్ హాయంలో ఉన్న రైల్వే శాఖ మంత్రి ఇక్కడి రైల్వే సమస్యలపై చొరవ చూపలేదని అన్నారు. రానున్న రోజుల్లో తానే రైల్వే మినిస్టర్ అవుతానని, అప్పుడు ఇక్కడ సమస్యలు అన్ని పరిష్కరిస్తానని అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ఎంఐఎం చెప్పిన విధంగా కాంగ్రెస్ పార్టీ నడుచుకుంఉటందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభావం కోల్పోయిందని, ప్రజలే ఆ పార్టీని బొంద పెడుతున్నారని అన్నారు. బీజేపీ నుంచి త్వరలోనే అభ్యర్థిని నిర్ణయిస్తారని తెలిపారు. ఉప ఎన్నికల్లో పోరాడుతామని, 90 వేలకు పైగా ఓట్లను రాబడుతామని దీమా వ్యక్తం చేశారు. మరోవైపు వికారాబాద్ జిల్లాలో బీజేపీ పార్టీలో వర్గపోరు విషయంపై అడడగా వర్గాలు మంచికే అని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు నా మనిషి అయినప్పటికీ ఆయన రాజకీయాలకు సూట్ కారని అన్నారు. ఆయన నాయకత్వాన్ని ఎవ్వరు కోరుకోవడం లేదన్నారు. ఆయన నాన్ లోకల్ అయినప్పటికి మా కుటుంబ సభ్యులే సహాకారం అందించారని గుర్తుచేశారు. విభేదాలు వచ్చినా కూడా అందరిని కలుపుకోవాలని నచ్చజెప్పినా పరిస్థితిలో మార్పురాలేదని అన్నారు. జిల్లా అధ్యక్షులుగా రాజీనామా ఆయన వ్యక్తిగత విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యు. రమేష్ కుమార్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల సంక్షేమంపై పర్యవేక్షణ

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబరు 14 ) : బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద ఎంపికైన విద్యార్థుల సంక్షేమంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం డిప్యూటీసీఎం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ మాట్లాడారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల కు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెను ప్రకారం భోజనం, ఇతర మౌళిక వసతుల అమలుపై పాఠశాలను సందర్శించి పరిశీలించాలని సూచించారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారానికి ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగుచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఉప సంచాలకులు రామారావు, జిల్లా మైనార్టి సంక్షేమశాఖ అధికారి నవీన్‌కుమార్, జిల్లా గిరిజనశాఖ అధికారి రామేశ్వరి దేవి, సంబంధితశాఖ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయండి ఎంపీ మల్లు రవి



ఆమనగల్లుమేజర్ న్యూస్ (అక్టోబర్ 14) ఆమనగల్లు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న బీసీ బాలుర వసతి గృహ భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆదేశించారు. మంగళవారం ఆయన భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించి పనులలో జాప్యం పై కాంట్రాక్టర్ ను ప్రశ్నించగా వర్షాల కారణంగా ఆలస్య మైనట్లు వివరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి విద్యాలయాలు, వసతి గృహాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. వసతి గృహ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మంగ్లీ రాములు, నాయకులు గాజుల శ్రీను, కాలే మల్లయ్య, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# పంటల మద్దతు ధరల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ ప్రతీక్ జైన్....



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా మంగళవారం తన చాంబర్ లో 2025-26 సంవత్సరపు కనీస మద్దతు ధరల గోడపత్రులు మరియు పత్తి పంట మద్దతు ధర అవగాహన గోడపత్రులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి , డిపిఓ జయసుధ, మైనింగ్ ఏడి సత్యనారాయణ, డిపిఆర్ఓ చెన్నమ్మ,వ్యవసాయ మార్కెట్ కమిటి తాండూరు కార్యదర్శి యం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న త్రాగునీరు

## పట్టించుకోని హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ అధికారులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):మంచినీటి పైపు లీకేజ్ అయి నెల రోజులు నుంచి నీరు వృధాగా పోతున్నాయి. ప్రధాన రోడ్డుపై నీరు ఏరులై పారుతున్న, హెచ్ఎండబ్ల్యూ ఎస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జల్ పల్లి పురపాలక పరిధి శ్రీ రామ కాలనీ 20వ వార్డు ప్రధాన రహదారిలో మంచినీటి పైపు లీకేజి అయి నెల రోజులు గడుస్తుంది. దీంతో నీరు రోడ్డుపై వృధాగా పారుతూ ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలగడంతో, స్థానిక ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు ఫోన్లు చేసిన స్పందించడం లేదని వాపోయారు. ఓవైపు కాలనీ ప్రజలకు ఐదు రోజులకు ఒకసారి మంచినీరు అందిస్తున్న అధికారులు. ఇలా నీరు వృధాగా పోతుంటే ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి పైప్ లైన్ మరమ్మత్తులు చేసి నీటి వృధాను అరికట్టాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.



# గృహలక్ష్మి పథకం..... బోగసేనా...?

## - బతుకమ్మ పండుగ చీరలు ఎక్కడ....!

## -సి పి ఐ. రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య...



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:14): మంగళవారం నాడు చౌదరి గూడెం లో ఏర్పాటు చేసిన భారత కమ్యునిస్టు పార్టీ సి. పి. ఐ. మండల సమితి ఆధ్వర్యంలో నీ సమావేశం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ఇచ్చిన హామీ లను అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అరుగ్యారంటిలను అమలు చేస్తున్న మని హామీ ఇచ్చారు. కాని అందులో ఒక టి గృహలక్ష్మి పథకం కూడా ఉందని ఆయన గుర్తుచేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ఆ ఇంటి మహిళలకు నెలకు 2500 రూపాయల చొప్పున ప్రతినెలా ఇంటికర్చులకు ఇస్తామని హామీ ఇచ్చారు. కాని అమలు పర్చుడములో మర్చిపోయారు అని బుద్దుల జంగయ్య అవేశం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తరువాత ఇచ్చిన అరుగ్యారంటిలలో కేవలం ఉచిత బస్ ప్రయాణం ఒక్కటే అమలు చేస్తున్న రని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు సాధ్యంకాని హామీలు ఇచ్చి న ప్రభుత్వం ఇప్పుడు మోకం చటేసిందన్నరు. బతుకమ్మ పండుగ చీరలు పంపిణీ ఎక్కడ చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అలాగే గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ ఇస్తామన్నారు కానీ అమలు చేయాలి అని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఎస్ సి ఎస్టీ లకు 6 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. 5 లక్షలకే ప్రొసీడింగ్స్ ఇస్తున్నారని ఆయన తెలిపారు. రైతులకు సన్న వడ్ల పండిస్తే క్వింటాలు కు 500 రూపాయలు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. నేరుగా రైతు కథాల్లో జమ చేస్తామని హామీలు ఇచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ ము స్పందించి వెంటనే ఇచ్చిన హామీ లను వెంటనే వారివారి బ్యాంక్ అకౌంట్ లో జమ చేయాలని ఆయనడిమాండ్ చేశారు. లేదా ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై ఈ నెల 19 న మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని బుద్దుల జంగయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జిల్లేళ్ల. వెంకటేశ్, సహాయ కార్యదర్శి కాలపురం బాల్ రాజు, ఎం డి. షబ్బీర్, మండల కార్యవర్గ సభ్యులు వీరేశం, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ ప్రధానుడు మరణిస్తే రూ.20 వేల సాయం

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద పేద కుటుంబాలకు కేంద్రం ఆధారబలం ı కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 14):** కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు మరణించిన పేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం చేయూత అందిస్తోంది. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఒక్కసారి రూ. 20,000 ఆర్థిక సాయం అందించబడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ పథకం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మాత్రమే వర్తిస్తుంది. కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు (మహిళ లేదా పురుషుడు) 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని 60 సంవత్సరాల లోపు వయస్సులో మరణించినప్పుడు, బాధిత కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం ఈ సాయం అందిస్తుంది. మరణించిన వ్యక్తిపై ఆధారపడి ఉన్న జీవిత భాగస్వామి, మైనర్ పిల్లలు, పెళ్లి కాని కుమార్తెలు, ఆధారపడిన తల్లిదండ్రులు, మైనర్ సోదరులు లేదా సోదరీమణులు కుటుంబ సభ్యులుగా పరిగణించి వారికి ఒకేసారి రూ. 20,000 ఆర్థిక సహాయం అందించబడుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకే ఈ పథకంలో అర్హత ఉంటుందని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ వర్గాల వితంతువులు, మైనర్ పిల్లలు అనాథలుగా ఉన్న కుటుంబాలు, వికలాంగ మైనర్ పిల్లలతో ఉన్న గృహాలు, ఒకే బిడ్డ ఆడపిల్లగా ఉన్న కుటుంబాలు, అన్ని పిల్లలూ బాలికలే ఉన్న కుటుంబాలు, మైనారిటీలు, బీసీ, ఓసీ వర్గాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చుని వివరించారు. అర్హులైన కుటుంబాలు తమ పరిధిలోని మండల తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని, అవసరమైన పత్రాలతో పాటు వివరాలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అర్హత నిర్ధారణ అనంతరం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద రూ. 20 వేలు సాయం మంజూరు చేయబడుతుందని ఆయన తెలిపారు.

# మీ ఫ్యాక్టరీని మూసేయిస్తా...

● చెట్టినాడ్ ఫ్యాక్టరీపై ఎంపీ కొండా ఫైర్ ● బాధితులకు వారంలో పరిహారం ఇవ్వాలి ● కర్మాగారం ప్రతినిధులకు స్ట్రాంగ్ వార్నింగ్ ● సంగెంకలాన్ లో పర్యటించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):**
పైసలు సంపాదించేందుకు పేదల జీవితాలు నాశనం చేస్తారా.. సిగ్గుందా..? మీ.. ఫ్యాక్టరీ మూయిస్తా.. అంటూ చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఊగిపోయారు. గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో వరధ పోటెత్తింది. వరధ నీరు వల్ల పంటలు నాశనం అయ్యాయి. ఇండ్లలోకి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.గ్రామ సమీపంలోని చెట్టినాడు బ్రిడ్జివల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు రైల్వే ట్రాక్‌పై ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాలను చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి చేరడంతో మంగళవారం ఆయన సంగెంకలాన్ గ్రామాన్ని సందర్శించారు. పార్టీ నాయకులతో కలిసి, గ్రామస్తులతో కలిసి రైల్వే ట్రాక్ వద్దకు చేరుకున్నారు. వరధ కష్టాలు, పాడైన పంటల వివరాలను తెలుసుకున్నారు. చెట్టినాడ్ కర్మాగారం ప్రతినిధులతో కలిసి జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ యజమానులు బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యం చేయడం వల్లనే వరధ కష్టాలు ఎదురయ్యాయని అన్నారు. 18 పిల్లర్లకు 3 నిర్మించడంపై అగ్రహం వ్యక్తం చేశారు.నష్టపోయిన గ్రామస్తులకు. రైతులకు పరిహారం ఫ్యాక్టరీ నుంచి ఇప్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో నో ఎక్స్ క్యూజీవ్ అంటూ ఫైర్ అయ్యారు. మీ ఫ్యాక్టరీ వల్ల నష్టం జరిగితే పరిహారం ఇవ్వరా అంటూ మండిపడ్డారు. సిమెంట్ అమ్ముకుని ఫైసల్ సంపాదిస్తారా.. పరిహారం అడిగితే పట్టించుకోరా అంటూ ఊగిపోయారు. ఫ్యాక్టరీ నుంచి నష్టపోయిన బాధితులకు పరిహారం ఇచ్చి తీరాలన్నారు. వెంటనే ఫ్యాక్టరీ ఉన్నతాధికారుల తో కూడా మాట్లాడారు. వారం రోజుల్లో బాధితులకు పరిహారం ఇవ్వకుండా ఫ్యాక్టరీని మూయించి వేస్తామని హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం గ్రామ స్తులకు, రైతులకు మీకు న్యాయం చేసేలా చూస్తామ ని భరోసా అందించారు.ఆయన వెంట జిల్లా ఎన్నికల కన్వీనర్ బాలేశ్వర్ గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, జిల్లాప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, కార్యదర్శి బంటారం భద్రేశ్వ ర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖాపురం ఆంజనేయు లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# "పిల్లల మనోభావాలను అర్థం చేసుకుని బోధించాలి"

● అదనపు కలెక్టర్ రాధికా గుప్తా..
● పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
● శామీర్‌పేటలో అంగన్వాడీ కేంద్రాల పర్యటన





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(అక్టోబర్,14):**
చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధి దిశగా అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పేర్కొన్నారు. శామీర్‌పేట్ మండలంలోని బొమ్మరాశిపేట–× ఎరియు శామీర్‌పేట్ అంగన్వాడీ కేంద్రాలను ఆమె జిల్లా సంక్షేమ అధికారి శారదతో కలిసి మంగళవారం సందర్శించారు. కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పాఠశాల పూర్వ విద్య, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిస్థితులు, వయస్సుకు తగిన అభ్యాస కార్యక్రమాలు, పాఠ్యేతర కార్యకలాపాల నిర్వహణను అధికారులు సమీక్షించారు. పిల్లలకు ఆటలు, పాటలు, కథలు, అక్షరాభ్యాసం వంటి పద్ధతుల ద్వారా నేర్పుతున్న బోధన విధానం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

టీచర్లు, సహాయకులు పిల్లల మనోభావాలను అర్థం చేసుకుని ప్రేమతో, ఓర్పుతో బోధిస్తున్న తీరు అభినందనీయం అని రాధికా గుప్తా పేర్కొన్నారు. కేంద్రాలలో వసతులను పరిశీలించిన అధికారులు కొన్నిచోట్ల చిన్నపాటి మరమ్మత్తులు అవసరమని గుర్తించారు. సంబంధిత మునిసిపల్ కమిషనర్‌ను వెంటనే చర్యలు తీసుకొని పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, తాగునీటి సౌకర్యం మెరుగుపరచడం, మరుగుదొడ్ల నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు.

శామీర్‌పేట్ అంగన్వాడీ కేంద్రంలో ఇటీవల చేపట్టిన గోడల పెయింటింగ్ పనులను అధికారులు పరిశీలించారు. గోడలపై గణితం, అక్షరాలు, పండ్లు, జంతువులు వంటి అంశాలతో రూపొందించిన చిత్రాలను వారు అభినందించారు. ఇటువంటి చిత్రాలు చిన్నారుల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెంచడమే కాక, నేర్చుకునే ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ పర్యటనలో సంబంధిత సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు. అధికారులు వారితో చర్చించి అభ్యంతరాలు, సలహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ – "అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికి బలమైన పునాది. ప్రతి కేంద్రం పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నాణ్యతా ప్రమాణాలను పాటించాలి," అని సూచించారు.

# జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడలో సాల్వీడ్ విద్యార్థుల ప్రతిభ...



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14)**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా స్థాయి 69వ వాలీబాల్ టోర్నమెంట్ లో మండల పరిధిలోని సాల్వీడ్ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి అండర్ 14 విభాగంలో లావణ్య, 17విభాగంలో సింధు, ఐశ్వర్య రంగారెడ్డి జిల్లా కుషాయిగూడలో జరిగే 3 జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవులు పేర్కొన్నారు. క్రీడలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల విద్యార్థులను, క్రీడ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవులును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రామచందర్, ఏఏపిసి చైర్మన్ సంతోష పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వయం ప్రకాష్, తులసి నాయక్, వెంకటేష్, రమేష్ కుమార్, నసీరుద్దీన్, ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు...

● మండల పశు సమర్ధక శాఖ అధికారి గీత



**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):** నేటి నుండి మోమిన్ పేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి గీత తెలిపారు. మంగళవారం పశువైద్య కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ..... గ్రామాలలోని మూగ జీవాల రైతులు గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు. పశు వైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి నెల రోజుల పాటు అన్ని పాడి పశువులకు ఉచిత గాలి కుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పశువులు వ్యాధి బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## నాగారంలో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల టవర్‌ను ప్రారంభించిన ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి....




**ధారూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):**
మండల పరిధిలోని నాగారం గ్రామంలో బిఎస్ఎన్ఎల్ 4జి సేవల టవర్ ను మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.ఈ బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్‌ల కంటే మెరుగైన సేవలను అందిస్తూ ప్రజలకు చౌవక ధరలలోనే అందిస్తున్న ప్రభుత్వ సంస్థ బిఎస్ఎన్ఎల్ అన్నారు.ఈ కార్యక్రమం లో పీజీఎం హెచ్‌టీడీ,విజయ్ కుమార్,జీఎం విఠల్ దుర్గాప్రసాద్,జిఎం ఓ3 శివరాం ప్రసాద్,డీజీఎం గచ్చిబౌలి,మల్లేశ్వర రావు, ఏజీఎం వికారాబాద్,మల్లికా బాబు,వికారాబాద్ ఎస్‌డీఈ మల్లికా బాబు,జెటిఓ వికారాబాద్ కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గ నాయకుడు వడ్ల నందు, బిజెపి జిల్లా నాయకులు కె.వివేకానంద రెడ్డి,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రమేష్ కుమార్,నాయకులు కావలి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మార్కెట్‌లో దాడువాయిలుగా పని చేసే వారికి అవకాశం

● తొమ్మిది పోస్టులు ఖాళీ
● జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి వెల్లడి



**తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 14):** వికారాబాద్ జిల్లా తాండూరు మార్కెట్ కమిటీ యార్డు నందు దాడువాయులుగా పని చేయదల్చిన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయమార్కెట్ కమిటీ తాండూరు నందు రైతు యొక్క సరకులు తూకం వేయుటకు నూతనంగా తొమ్మిది మంది దాడు వాయులు అవసరం అని ఆయన పేర్కొన్నారు ఇందుకు గాను లైషన్స్ జారీ చేయుటకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అనుమతి ఇచ్చినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి పేర్కొన్నారు తాండూరు మార్కెట్ కమిటీ లో దాడువాయులు గా పని చేయదల్చిన వారు ఈ నెల 22వ తేదీలోగ దరఖాస్తులు చేసుకోవాలి అని అన్నారు దరఖాస్ధులు చేసుకునే వారు కనీసం పదవ తరగతి పూర్తి చేసి ఉండాలి అని, వయసు 35ఏళ్ల లోపు ఉండాలి అని అన్నారు దరఖాస్తు తో పాటు విద్యా, మెడికల్ ఫిటినెస్, వయస్సు, నిర్ధారణ, సర్టిఫికెట్స్ జత చేయాలి అని పేర్కొన్నారు దరఖాస్థుల పరిశీలన మరియు అభ్యర్థుల, ఎంపిక పూర్తిగా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుంది అని అన్నారు ఆసక్తి కలిగిన వారు దరఖాస్థులు చేసుకోవాలి అని పేర్కొన్నారు.

# ఆమనగల్లు అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**– సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి – జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి**







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) ఆమనగల్లు సమగ్ర అభివృద్ధి లో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి పిలుపునిచ్చారు. ఆమనగల్లులో మంగళవారం బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని భవాని గార్డెన్లో ఆమనగల్లు అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా పండుగలను విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన ఉత్సావ కమిటీ సభ్యులను పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆచారి మాట్లాడుతూ సాంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ సహకారంతో ఆమనగల్లు ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. కళాశాల భవన నిర్మాణ జాప్యం లో తమ ప్రమేయం లేదని ఆయన పేర్కొన్నారు. భవన నిర్మాణ సమస్య పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు అధికారులతో చర్చించేందుకు, తన వంతు కృషి చేసేందుకు తాను ఎల్లవేళలా సిద్ధమేనని చెప్పారు. ఆమనగల్లులో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం ముఖ్యమంత్రిని కలిసి తాను విజ్ఞప్తి చేశానని అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. అవసరమైతే మరోసారి అందరం సీఎం ను కలిసి కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేద్దామని ఆయన వివరించారు. బతుకమ్మ,దసరా ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే యేడాది మరింత ఉత్సాహంతో ఉత్సవాలు జరుపుకుందామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు గుర్రం కేశవులు, తోట గిరి యాదవ్, దుర్గయ్య, కండే హరి ప్రసాద్, పాపిశెట్టి రాము, నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మానయ్య, నరసింహ, లక్ష్మణ్, అప్పం శ్రీను, వస్పుల సాయిలు, చెన్నకేశవులు, కాలే మల్లయ్య, శ్రీకాంత్ సింగ్, నిరంజన్ గౌడ్, రవి రాథోడ్, మహేష్, మున్సిపల్ కమిషనర్ శంకర్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ శంకర్ కు మాజీ కౌన్సిలర్ బైకనియాదమ్మ శ్రీశైలం యాదవ్, కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో వీధిలైట్లు, సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. వార్డుకు కేటాయించిన ఎలక్ట్రీషియన్ శ్రీను వీధి దీపాల ఏర్పాట్లు లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయనను వెంటనే మార్చాలని వారు కోరారు. కాలనీలో నెలకొన్న సమస్యను వెంటనే పరిష్కరించి తమను ఆదుకోవాలని కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, వార్డు ప్రజలు బైకని అశోక్ యాదవ్, సముద్రాల వెంకటేష్ యాదవ్ ,తోట నరసింహ యాదవ్ , జగదీశ్ చారి, ఎర్రవోలు యాదయ్య, కావాటి వెంకటయ్య యాదవ్, దుడ్డు పర్వతాలు,తోట పర్వతాలు,బైకని శేఖర్, మంగలి వినయ్,బంటియాదవ్,తోటరాజు రాందాస్, కృష్ణయ్య, రంగయ్య,పూల వెంకటేష్,తోట యాదయ్య,తోట శేఖర్, బండ్ల నారాయణ,గంజి శీను,ఎడెల్లిశివ,ఈశ్వరయ్య,నారమోని యాదయ్య, జంగయ్య,ఆరిఫ్, మంగలి శేఖరు లు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ భిక్షాటన చేసే వ్యక్తి మృతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) : హైదరాబాద్ లోని సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆమనగల్లు పట్టణానికి చెందిన జంగయ్య (60) అనే వ్యక్తి ఈనెల 08–అక్టోబర్ 2025న హైదరాబాద్ బాబా నగర్‌లోని రాఘవేంద్ర హోటల్ ఎదురుగా నడుచుకుంటూ వెళుతుండగా, గుర్తు తెలియని బైక్ అతన్ని ఢీకొట్టింది. సంతోష్ నగర్ పోలీసులు క్షతగాత్రుని చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించిన తర్వాత అతని రెండు కాళ్ళు విరిగిపోయాయని గాయపడిన వ్యక్తి సంతోష్ నగర్‌లోని సమీప ప్రాంతాలలో ఫుట్‌పాత్‌లపై నివసిస్తూ బిక్షాటన చేసేవాడని అని పోలీసులు గుర్తించారు. ఇట్టి విషయాన్ని హైదరాబాద్ పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చినట్లు ఎస్సై వెంకటేష్ చెప్పారు.అతను చికిత్స పొందుతూ ఈనెల13 అక్టోబర్.2025న మృతి చెందాడు. అతని మృతదేహాన్ని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీలో భద్రపరిచారు. అతని ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ సెల్ నంబర్ 8712661296, ఎస్సై షేక్ వాజీద్, సెల్ నంబర్ 8712549697ను సంప్రదించాలని ఆమనగల్లు ఎస్సై వెంకటేష్ కోరారు.

# నేటి నుండి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

▶▶ మాడ్గుల, ఇర్విన్ పశువైద్య కేంద్రాలకు చెందిన మూడు బృందాలచే నవంబర్ 14వరకు టీకాలు పంపిణీ

▶▶ వివరాలు వెల్లడించిన మాడ్గుల, ఇర్విన్ పశువైద్యులు డాక్టర్ శంకర్‌యాదవ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 14): మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాడ్గుల, ఇర్విన్ పశువైద్యకేంద్రాల వైద్యులు డాక్టర్ శంకర్‌యాదవ్ తెలిపారు. మాడ్గుల, ఇర్విన్ పశువైద్య కేంద్రాలకు చెందిన మూడు పశువైద్య బృందాలు నేరుగా ఆయా గ్రామాలకు నిర్ణయించిన తేదిలలో చేరుకొని పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమ వివరాలు వెల్లడిస్తూ ఈనెల 15నుండి 17 వరకు మొదటి, రెండు బృందాలు మాడ్గులలో, మూడో బృందం ఇర్విన్‌లో గాలికుంటు వ్యాధినివారణ టీకాలు పంపిణీ చేస్తుందని, ఈనెల 18న, 22న మొదటి, రెండో బృందాలు నాగిల్ల, ఈనెల 21 వరకు మూడో బృందం అవురుపల్లిలో, ఈనెల 22, 23 తేదిలలో నల్లవారిపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మొదటి రెండు బృందాలు ఈనెల 23న ఫిరోజ్‌నగర్‌లో ఈనెల 24, 25 తేదిలలో మూడో బృందం కలకొండలో టీకాలు పంపిణీ చేయనున్నట్లు, ఈనెల 25న 27న మొదటి రెండు బృందాలు కొల్కులపల్లిలో, 27, 28 తేదిలలో మూడో బృందం చంద్రాయన్‌పల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేస్తుందని డాక్టర్ శంకర్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా ఈనెల 28న మొదటి, రెండో బృందాలు రాజీవ్‌నగర్‌తాండలో, 29, 30 తేదిలలో అప్పారెడ్డిపల్లిలో మొదటి రెండు బృందాలు టీకాలు పంపిణీ చేయనుండగా మూడో బృందం ఈనెల 29న గిరికొత్తపల్లి, 30న నర్సంపల్లిలో టీకాలు పంపిణీ చేస్తుందని డాక్టర్ శంకర్‌యాదవ్ వివరించారు. ఈనెల 31న మొదటి, రెండు పశువైద్య బృందాలు దొడ్లపహాడ్‌లో, మూడో బృందం అందుగులలో, నవంబర్ 1నుండి 14 వరకు మండలంలోని మిగతా గ్రామపంచాయతిలలో పశువైద్యబృందాలు పశవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేస్తుందని, ఈ అవకాశాన్ని పశుపోశకులు, పాడిరైతులంతా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శంకర్ యాదవ్ కోరారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మికుల కడుపు నింపడం మానేసి వారిని బానిసత్వంలోకి నెట్టేస్తుంది : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 14) : ప్రధాని నరేంద్ర మోదీ సఫాయి కార్మికుల కాళ్లు కడుగుతూ ఫొటోలకు పోజు ఇవ్వడం తప్ప, వారి కడుపు నింపేలా ఒక్క చర్య కూడ తీసుకోలేదని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు.తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 5వ మహాసభలు తుర్కయంజాల్ మున్సిపల్ పట్టణంలో మంగళవారం ప్రారంభమయ్యాయి.రాగన్నగూడ సిఐటియు కార్యాలయం నుంచి భారీ సంఖ్యలో కార్మికులు ర్యాలీగా మహాసభ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం యూనియన్ జిల్లా కార్యదర్శి డి.కిషన్ అధ్యక్షతన జరిగిన మహా సభకు ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసత్వంలోకి నెట్టేస్తోందని మండిపడ్డారు.బడా పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా, ఎన్నో ఏళ్లుగా శ్రమించి పోరాడి సాధించుకున్న






కార్మిక చట్టాలను కాలరాశారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఎస్వి రమ, రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, చంద్రమోహన్, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడు ట్రెజరర్ ఎల్లేష్, ప్యాట్రన్స్ టి.నర్సింహ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, వై.స్వప్న, దేవేందర్, జిల్లా నాయకులు శేఖర్, చందు నాయక్, పాండు, ఎల్లయ్య, సిఐటియు తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు యం.సత్యనారాయణ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం ప్రతిష్ఠాత్మకము : ప్రతి విద్యార్థి స్కూల్లో ఉండాలనే లక్ష్యం

● జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్, 14):** ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, ఒక్క విద్యార్థి కూడా పాఠశాలకు దూరం కాకుండా చూడాలనే లక్ష్యంతో కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సామాజిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ స్కీం అమలు పరిస్థితులను సమీక్షిస్తూ, ఈ పథకం కింద పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం విద్యార్థుల విద్యా కొనసాగింపు బాధ్యత పాఠశాలలదేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

"ఏ కారణం చేతనైనా విద్యార్థులను బయటకు పంపకూడదు. నిధుల సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి కానీ విద్యార్థులపై భారం వేయకూడదు," అని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్లు, డీఈవోలు, సంక్షేమ శాఖ అధికారులు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో కొనసాగేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం ఒప్పందంలో ఉన్న నిబంధనలను పాఠశాల యాజమాన్యాలకు వివరించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలల వారీగా ఉన్న బకాయిల వివరాలను వెంటనే పంపాలని, వాటిలో కొంత మొత్తాన్ని త్వరలోనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

విద్యా, వైద్య రంగాలపై జిల్లా కలెక్టర్లు సీరియస్‌గా దృష్టి సారించాలి, పెండింగ్ బిల్లులు ఉంటే వాటిని ఆర్థిక శాఖ దృష్టికి తీ స ు క ె ు రా వా ల ని సూచించారు.




నిధుల జాప్యం వల్ల కొన్నిచోట్ల పాఠశాలలు మూతపడినట్లు సమాచారం అందిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

కేవలం బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులపైనే ఆధారపడితే, ఆ పాఠశాలలు ప్రముఖ విద్యాసంస్థలుగా ఎలా నిలుస్తాయో ఆలోచించాలని జిల్లా కలెక్టర్లను ఆయన ప్రశ్నించారు.

**విద్యార్థుల సంఖ్య,**వాతావరణ పరిస్థితులు వంటి అంశాలపై వివరమైన నివేదికను సమర్పించాలనీ డిప్యూటీ సీఎం ఆదేశించారు.

గత ఏడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల వివరాలను సేకరించాలని డిప్యూటీ సీఎం సూచించారు.

ఆ విద్యార్థులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు, ఉన్నత విద్యలో కొనసాగుతున్నారా లేదా అనే వివరాలను సేకరించాలని ఆయన ఆదేశించారు.

న్సామాజిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,... జిల్లా అధికారులు స్వయంగా పర్యవేక్షించి పాఠశాల యాజమాన్యాలతో సమావేశమై సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

న్ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రానా, సామాజిక సంక్షేమ శాఖ సెక్రటరీ బుద్ధ ప్రకాశ్, కమిషనర్ క్షితిజ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ అధికారులు వినోద్ కుమార్, పద్మజా, కాంతమ్మ, డీఈఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.




# మేడ్చల్ మార్వాడి యువమంచ్ అధ్యక్షులుగా... మోహన్ లాల్ చౌదరి




మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 14:
మేడ్చల్ మార్వాడి యువ మంచ్ అధ్యక్షులుగా మోహన్ లాల్ చౌదరిని ఏకగ్రీవంగా, మేడ్చల్ మార్వాడి యువ మంచ్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మోహన్ లాల్ చౌదరి, ఉపాధ్యక్షులుగా హేమారాం పటేల్, జయేష్ సోలంకి, ప్రధాన కార్యదర్శిగా సోహన్ లాల్ చౌదరితో పాటు నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మోహన్ లాల్ చౌదరి మాట్లాడుతూ,.. తనపై విశ్వాసంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు మార్వాడి యువ మంచ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మార్వాడీల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ ఎఫ్ సిసిపిసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జంతారం చౌదరి, వైస్ చైర్మన్ అనిల్ జైన్, రాజస్థానీ సంఘ్ ప్రెసిడెంట్ కైలాష్ శర్మ, వీర్ గుర్జార్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బహదూర్ గుర్జార్, మార్వాడి యువ మంచ్ మేడ్చల్ మాజీ అధ్యక్షులు విక్రమ్ గుర్జార్, శేషారాం సిర్వి, కమలేష్ చౌదరి, ఈశ్వర్ సింగ్ సురేష్ దేవుడా, సురేష్, మార్వాడి యువ మంచ్ మేడ్చల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా విక్రయించడానికి అనుమతులు తప్పనిసరి

**జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య**

శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా ఏర్పాటుచేసే బాణాసంచా దుకాణా దారులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని జీనోమ్ వ్యాలీ సీఐ గురువయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బాణాసంచా దుకాణం ఏర్పాటుకోసం దుకాణదారులు ఈ నెల16వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందస్తు అనుమతులు లేకుండాబాణాసంచ దుకాణాలు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు తిరస్కరించబడతాయని సీఐ గోపగాని గురువయ్య స్పష్టం చేశారు. తదుపరి వివరాలకు జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని అయన పేర్కొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి




**మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 14**
మేడ్చల్ : మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా జూబ్లీహిల్స్ బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తరఫున రెహమత్ నగర్ లోని ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ కచ్చితంగా భారీ మెజార్టీతో గెలుస్తుందని, ప్రజలు మళ్ళీ కారు సారుకేసీఆర్ అంటున్నారని మల్లారెడ్డి తెలియజేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తప్పుడు వాగ్దానాలు చేసి గెలిచిందని ప్రస్తుతం ప్రజలు వాస్తవాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ స్థానిక నాయకులు, మేడ్చల్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నవీన్ రెడ్డి, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్ష పదవికి నక్క ప్రభాకర్ గౌడ్ నామినేషన్



**మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 14:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నక్క ప్రభాకర్ గౌడ్ నామినేషన్ వేశారు. ఏఐసీసీ అంజలికి తన నామినేషన్ పత్రాల ను అందజేశారు. ఈ సందర్భంగా నక్క ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసమే కాకుండా మేడ్చల్ జిల్లా ప్రజల కోసం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

**పెరుగుతున్న పోటీ**

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీ పెరుగుతుంది. ప్రస్తుత డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి తో పాటు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే పూన శ్రీశైలం గౌడ్ ఇప్పటివరకు పోటీలో ఉండగా తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత నక్క ప్రభాకర్ గౌడ్ పోటీకి సిద్ధపడ్డారు. రానున్న రోజుల్లో మరి ఎంతమంది డిసిసి అధ్యక్ష పదవి కోసం పోటీ పాడుతారో చూడాల్సిందే.

# నేటి నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 14): పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ కోసం బుధవారం నుంచి టీకాలు వేయనున్నట్లు కొడంగల్ పశువైద్యాధికారి డాక్టర్ నోహ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 15 నుంచి నవంబరు 14 వరకు కొడంగల్ మండలంలోని అన్నీ గ్రామాల్లో పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పశువైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి నెల రోజుల పాటు అన్నీ పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.